RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 01 సంచిక 433 సోమవారం మే 12 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



# మాకు మధ్యవర్తిత్వం అక్కర్లేదు

కశ్మీర్ విషయంలో భారత్‌కు చాలా స్పష్టమైన వైఖరి ఉందని మోదీ వెల్లడించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం మినహా కశ్మీర్ అంశంలో పాక్‌తో ఎలాంటి చర్చలు ఉండవని వెల్లడించాయి. కశ్మీర్ అంశంలో ఎవరి మధ్యవర్తిత్వమూ అవసరం లేదని పాకిస్థాన్ బుల్లెట్లకు ఫిరంగులతో సమాధానం ఇవ్వాలని భారత సైన్యాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించారు. పాకిస్థాన్ ప్రతీ చర్యకు భారత్ నుంచి బలమైన ప్రతిస్పందన ఉండాలని సాయుధ దళాలకు సూచించారు. . అంతే కాకుండా పాకిస్థాన్‌పై దాడి చేస్తామని ముందే అమెరికాకు భారత్ చెప్పినట్లు పేర్కొన్నాయి

## అక్రమిత కశ్మీర్‌ను అప్పగించాల్సిందే...

### పాక్‌కు మరో ఆప్షన్ లేదు

### పాకిస్తాన్ నుంచి వచ్చే బుల్లెట్లకు ఫిరంగులతో బదులు

### భారత ఆర్మీ కమాండర్లకు పూర్తి అధికారాలు

### కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడి

ఢిల్లీ మే 11: .పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులపై దాడి చేసి తీరుతామని, దానిపై ఎలాంటి సందేహమూ అక్కర్లేదని మే 1న అమెరికా విదేశాంగ మార్కో రూబియోకు భారత విదేశాంగ మంత్రి జై శంకర్ చెప్పినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. 'ఉగ్రవాద సంస్థలు, ఉగ్రవాదులతో పాకిస్తాన్‌కు ఉన్న లింకులపై సరికొత్త ఆధారాలతో ఒక టీమ్‌ను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి భారత్ పంపనుంది. వచ్చే వారం యూఎన్ఎస్‌సీఆర్ 1267 ఆంక్షల కమిటీ సమావేశమై ఈ ఆధారాలను పరిశీలించనుంది' అని భారత ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి.భారత సైనిక వర్గాల కథనం ప్రకారం మే 9న రాత్రి, మే 10న తెల్లవారుజామున పాకిస్థాన్‌లోని సైనిక స్థావరాలపై

మిగతా 2లో

## ఉగ్రవాదుల అంతమే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం

### 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం భారత సైన్యం..

2



పాకిస్థాన్ మొదటిరోజు డ్రోన్ దాడులపై విరుచుకపడటంతో దాదాపు అన్నింటిని ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని కూల్చేసిందని, భారత్ జరిపిన కౌంటర్ అటాక్‌లో లాహోర్‌లోని రాడార్ ఇన్‌స్టలేషన్ ధ్వంసమైందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. పాక్ భూతల దాడులను అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకున్నామన్నారు.

## భారత రాజ్యాంగం... అత్యున్నతమైనది

### రిటైర్మెంట్ తర్వాత ఏ పదవులు స్వీకరించను

### కాబోయే సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

భారతదేశంలో రాజ్యాంగమే అత్యున్నతమైనదని జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ చెప్పారు. ఆయన ఈ నెల 14న భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఆయన ఆదివారం తన నివాసంలో విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

2



## భారత్ దృఢ సంకల్పానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం..!


100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం

కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం

కొన్ని గంటల్లోనే పాకిస్థాన్ మాట తప్పింది.

రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

2



## పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి..

### ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ

భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీకి ( లేఖ రాశారు.

2



## వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జిల్లాను హెల్త్ కేర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

అవసరమైన వైద్య పరికరాలు అందజేస్తాం

సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచాలి

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నూటికి నూరు శాతం డెలివరీలను ప్రోత్సహించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లో మెడికల్ అండ్ హెల్త్, తెలంగాణ వైద్య విధాన పరిషత్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, జనరల్ ఆసుపత్రి పరిధిలో ఉన్న ఆసుపత్రుల బలోపేతంపై ఆయా విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

2

## ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

ఫలితాలను విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

వైబ్‌సైట్‌లో ర్యాంకులు, మార్కుల జాబితా

నేరుగా విద్యార్థుల సెల్‌ఫోన్‌కే ఫలితాలు

త్వరలో కౌన్సిలింగ్ తేదీలపై ప్రకటన వెలువడే అవకాశం




తెంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఫలితాలు విడుదల చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌తోపాటు ఇంజినీరింగ్ విద్యార్థుల ర్యాంకులను ప్రకటించారు. అభ్యర్థులు తమ ఫలితాలను ఝుజూ.ఎవ్.స్త్ర.ష్ష్ట్ర.వ.ఋ.ఒ.అఅ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. కాగా, ఈసారి ఫలితాలు నేరుగా విద్యార్థుల సెల్‌ఫోన్‌కే వచ్చేలా ఏర్పాటు చేశారు. ఇంజినీరింగ్, ఫార్మ, అగ్రికల్చర్ కోర్సుల్లో సీట్ల భర్తీ కోసం టీజీఎప్‌సెట్ పరీక్షను నిర్వహించారు.

2

## ఐదు రోజులు వర్షాలు..

పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



## పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి..

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జాతీయ భద్రతా పరిణామాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్ష కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదికి లేఖ రాశారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుగా దీనిపై ప్రకటన చెయ్యడం వంటి అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం మనముందున్న సవాళ్లను ఎదుర్కోడానికి, సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించడానికి ఈ సమావేశం ఒక అవకాశంగా రాహుల్ పేర్కొన్నారు.మరోవైపు భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారంపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ.. ప్రధాని మోదీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలన్నింటికి జరిగిన పరిణామాలను వివరించాలని కోరింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం గడిచిన 18 రోజులుగా జరిగిన పరిణామాలు, కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని పేర్కొంది.

## ఉగ్రవాదుల అంతమే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం..

న్యూఢిల్లీ: ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టినట్టు భారత సైన్యం ప్రకటించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మే 7న దాడులు జరిపామని, 100 మందికి ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు ఆదివారం నాడు మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవదేష్ కుమార్ భార్తి, వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ సందీప్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ మొదటిరోజు డ్రోన్ దాడులపై విరుచుకపడటంతో దాదాపు అన్నింటిని ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని కూల్చేసిందని, భారత్ జరిపిన కౌంటర్ అటాక్‌లో లాహోర్‌లోని రాడార్ ఇన్‌స్టలేషన్ ధ్వంసమైందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. పాక్ భూతల దాడులను అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకున్నామన్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి భారత బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 35 నుంచి 40 మంది పాక్ జవాన్ల హతమైనట్టు చెప్పారు. ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులతో పాక్ వణికిపోయిందన్నారు. అయితే పౌరులే లక్ష్యంగా మనపై పాక్ దాడులు జరిపి తగిన మూల్యం చెల్లించుకుందని చెప్పారు.

## ఐక్యరాజ్యసమితికి 'పహల్గాం' సాక్ష్యాలు!



న్యూఢిల్లీ : లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా పని చేస్తున్న దిరెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)పై ఆంక్షలు విధించాలని ఐక్యరాజ్యసమితిని భారత ప్రభుత్వం కోరబోతున్నది. టీఆర్‌ఎఫ్ గత నెల 22న పహల్గాంలో ఉగ్ర దాడికి పాల్పడినట్లు రుజువు చేసే సాక్ష్యాధారాలను ఐరాస భద్రతా మండలికి చెందిన 1267 శాంక్షన్స్ కమిటీకి సమర్పించబోతున్నది. ఈ కమిటీ సమావేశం వచ్చే వారం జరుగుతుంది.

## భారత రాజ్యాంగం అత్యున్నతమైనది

న్యూఢిల్లీ: భారతదేశంలో రాజ్యాంగమే అత్యున్నతమైనదని జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ చెప్పారు. ఆయన ఈ నెల 14న భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఆయన ఆదివారం తన నివాసంలో విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పార్లమెంటు, న్యాయ వ్యవస్థ గురించి ఉప రాష్ట్రపతి, కొందరు రాజకీయ నేతలు చేసిన వ్యాఖ్యలను విలేకర్లు ప్రస్తావించినపుడు జస్టిస్ గవాయ్ స్పందిస్తూ, 'రాజ్యాంగమే అత్యున్నతమైనది. కేశవానంద భారతి కేసులో 13 మంది న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పులో ఈ విషయం చెప్పింది' అన్నారు. న్యాయమూర్తులు పదవీ విరమణ అనంతరం గవర్నర్ వంటి పదవులను పొందడం గురించి ప్రస్తావించినపుడు గవాయ్ మాట్లాడుతూ, 'నాకు రాజకీయ ఆకాంక్షలు లేవు. పదవీ విరమణ తర్వాత నేను ఏ పదవులూ స్వీకరించను' అని తెలిపారు. మాజీ సీజేఐకి గవర్నర్ పదవి ప్రొటోకాల్ ప్రకారం దిగువ స్థాయిలోనిదని చెప్పారు. న్యాయమూర్తులు ఇతరులను, రాజకీయ నేతలను కలుస్తుండటం గురించి మాట్లాడుతూ, ఓ న్యాయమూర్తిగా ఏకాకిలా బతకలేమని చెప్పారు. వివిధ రంగాల వ్యక్తులను కలవకపోతే, వారి సమస్యలను అర్థం చేసుకోలేమని తెలిపారు. తాను మణిపూర్‌లో పర్యటించినపుడు ఓ వృద్ధురాలు తన ఇంట్లోకి ఆహ్వానించారని, అప్పుడు మన దేశ ఐకమత్యం, స్నేహ సంబంధాల గురించి తెలుసుకోగలిగానని చెప్పారు. జస్టిస్ గవాయ్ మన దేశంలో సీజేఐ పదవిని చేపట్టే మొదటి బౌద్ధ మతస్థుడు కావడం విశేషం.

# భారత్ దృఢ సంకల్పానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం..!

ఢిల్లీ: ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించి వేయడంలో భారత దేశానికి ఉన్న దృఢ సంకల్పానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల వేళ భారతసైన్యం ధైర్య సాహసాలతోపాటు సంయమనాన్ని ప్రదర్శించిందని, పాకిస్థాన్‌లోని అనేక సైనిక స్థావరాలపై దాడి చేసి పహల్గాం ఉగ్రదాడికి ధీటైన సమాధానం ఇచ్చిందని చెప్పారు. లక్నోలో వర్చువల్ విధానంలో బ్రహ్మోస్ క్షిపణి తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదని, ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు ఉన్న రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్పానికి నిదర్శనమని రాజ్‌నాథ్ అన్నారు. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని, పాకిస్తాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లోని ఏడు ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడానికి మే 7న ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైంది. ఆపరేషన్‌లో భాగంగా భారత సేనలు ఉగ్రవాద స్థావరాలపై దాడిచేసి 100 మందికి ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. ఈ క్రమంలో ఉద్రిక్తతలు మరింత పెరగకుండా శనివారం రెండు దేశాలు పరస్పరం కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్నాయి.అయితే ఈ ఒప్పందం గురించి ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే పాకిస్థాన్ మాట తప్పింది. ఒప్పందాన్ని ఉల్లంఘించి సరిహద్దుల వెంట భారత్‌పై కాల్పులకు తెగబడింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ రక్షణ శాఖ, విదేశాంగ శాఖ మంత్రులు, త్రివిధ దళాల అధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. పాక్ ఉల్లంఘనలకు ఎలా సమాధానం చెప్పాలనే అంశంపై చర్చించినట్లు సమాచారం.కాగా భారత సైన్యం ఎప్పుడూ పాకిస్థాన్ పౌరులను లక్ష్యంగా చేసుకోలేదని, కానీ పాకిస్థాన్ మాత్రం భారత దేశంలోని , ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకుందని విమర్శించారు.

## ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్: తెలంగాణ ఎప్‌సెట్ ఎప్‌సెట 2025 ఫలితాలు ఆదివారం ఉదయం 11 గంటలకు విడుదల అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ మేరకు ఫలితాలను విడుదల చేశారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులు మార్కుల జాబితాను కూడా వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన విషయం తెలిసిందే. మొత్తంగా దాదాపు 3 లక్షల మంది విద్యార్థులు ఎప్‌సెట్‌కు హాజరయ్యారు. టీజీ ఈఏపీసెట్ ఫలితాలతో పాటు తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సిలింగ్ తేదీలను కూడా ప్రకటించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులు ఫలితాలు చెక్ చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https://eapcet.tgche.ac.in చూడొచ్చు. రిజల్ట్ డైరెక్ట్ లింక్ ఇదే.. క్లిక్ చేయండి. విద్యార్థులు ఈఏపీసెట్ హాల్ టికెట్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ వంటి వివరాలు ఎంటర్ చేయడంతో విద్యార్జులు ఫలితాలను సెల్‌ఫోన్ ద్వారా కూడా తెలుసుకోవచ్చు. ఇప్పటికే ఇంజినీరింగ్ విభాగం, అగ్రికల్చర్ ఫార్మా విభాగం ఆన్సర్ కీ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో సంబంధం ఉన్న అధికారులు పాల్గొన్నారు.

## ఎవరి మధ్యవర్తిత్వం అక్కర్లేదు

భారత్ మెరుపు దాడులు చేసింది. అనంతరం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో రంగంలోకి దిగి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు కాల్ చేసి మాట్లాడారు. అనంతరం భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌కు రూబియో ఫోన్ చేశారు. భారత్‌తో చర్చలకు పాకిస్తాన్ సిద్ధంగా ఉందని జైశంకర్‌కు రూబియో సమాచారం ఇచ్చారు. కేవలం డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)ల స్థాయిలో చర్చలు జరుగుతాయని భారత్ స్పష్టం చేసింది. తదుపరిగా మే 10న మధ్యాహ్నం 1 గంటలకు ఫోన్ కాల్ చేయడానికి భారత డీజీఎంఓను పాకిస్థాన్ డీజీఎంఓ అపాయింట్‌మెంట్ కోరారు. తదుపరిగా ఇరుదేశాల డీజీఎంఓలు చర్చించుకొని కాల్పుల విరమణపై అంగీకారానికి వచ్చారు. వాస్తవానికి మే 7నే 'ఆపరేషన్ సిందూర్'ను పూర్తి చేశాక, పాక్ డీజీఎంఓకు భారత డీజీఎంఓ ఒక మెసేజ్‌ను పంపారు. అయితే ఆ రోజున పాక్ డీజీఎంఓ నుంచి స్పందన రాకపోవడం గమనార్హం.పాకిస్థాన్‌పై మూడ్రోజుల సైనిక చర్య తర్వాత పరిస్థితులు సంపూర్ణంగా మారిపోయాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రపంచం, పాకిస్థాన్ దీన్ని అంగీకరించాలని, పరిస్థితులు గతంలో మాదిరిగా ఉండవని తెలిపాయి. ఆపరేషన్ సిందూర్ సమాప్తం కాలేదని, సైనిక చర్య తర్వాత పరిస్థితులన్నీ కొత్తస్థాయికి చేరుకున్నాయని వెల్లడించాయి. ప్రధాన సైనిక స్థావరాలపై విజయవంతంగా దాడులు చేసి పాక్ మనోబలాన్ని దెబ్బతీశామని పేర్కొన్నాయి. వైమానిక స్థావరాలపై దాడులతో పాక్‌కు వాస్తవ పరిస్థితి అవగతమైందని, భారత్‌తో పోటీపడే పరిస్థితులు లేవన్న విషయం పాక్‌కు తెలిసొచ్చిందని వివరించాయి.
ఉగ్ర స్థావరాలపై దాడి చేసి ఐఎస్ఐకు భారత్ స్పష్టమైన సందేశం ఇచ్చిందని ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. భారత నిఘా నేత్రాల నుంచి పాకిస్థాన్ తప్పించుకోలేదని స్పష్టంచేసినట్టు పేర్కొన్నాయి. ఉగ్రవాద ప్రధాన స్థావరాలపై భారత్ కచ్చితమైన దాడులు చేసి చూపించిందని, చొరబాటుదారులు, బాధితుల మధ్య ఒకే వేదికపై చర్చలు సాధ్యం కాదని భారత్ ప్రపంచానికి చెప్పిందని వివరించాయి.

## మరో ఐదు రోజులు వర్షాలు..

హైదరాబాద్, మే11 : రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురుస్తుండగా ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మూ డు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోద య్యే అవకాశముందని వెల్లడించింది. ఈ నెల 13,14న ఆదిలాబాద్, నిర్మ ల్, నిజామాబాద్, సిద్దిపేట, యాదాద్రి–భువనగిరి, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ–గద్వాల.. జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 50 నుంచి 60 కి.మీ వేగంతోఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ జారీచేసింది. రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38.2డిగ్రీలు, కనిష్టంగా 23.1డిగ్రీలు నమోదవుతాయని తెలిపింది.

# వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జగిత్యాల, మే 11 : వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నూటికి నూరు శాతం డెలివరీలను ప్రోత్సహించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. జిల్లాను హెల్త్ కేర్ హబ్‌గా తీర్చి దిద్దటానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లో మెడికల్ అండ్ హెల్త్, తెలంగాణ వైద్య విధాన పరిషత్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, జనరల్ ఆసుపత్రి పరిధిలో ఉన్న ఆసుపత్రుల బలోపేతంపై ఆయా విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కళాశాల, మాతా శిశు కేంద్రానికి అవసరమైన వైద్య పరికరాలు అందజేస్తామన్నారు. జగిత్యాల జనరల్ హాస్పిటల్‌కు ఎంఆర్ఐ, స్కానింగ్ కేంద్రాన్ని మంజూరు చేస్తామని తెలిపారు. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురిలో గల మూడు డయాలసిస్ సెంటర్ల రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. జిల్లాను వైద్య పరంగా మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. ఇందుకు ప్రతీ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు కృషి చేయాలన్నారు. సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితుల కోసం జగిత్యాల, ధర్మపురి, వేములవాడ పరిధిలో ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు. చేశామన్నారు. జిల్లాకేంద్రంలో సెంట్రల్ డ్రగ్ సెంటర్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అధికారులు, సిబ్బంది తమ పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునికమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.
జిల్లాలో వైద్య విధాన పరిషత్, వైద్య ఆరోగ్య శాఖ, మెడికల్ కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిల అభివృద్ధికి సంబంధించిన నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. రోడ్డు ప్రమాద బాధితుల కొరకు ట్రామాకేర్ సెంటర్లను మంజూరు చేయాలన్నారు. జిల్లాను మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం దృష్టి సారించడం సంతోషదాయకమన్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌కు సంబంధించిన రూ.6 కోట్లు, వైద్య విధాన పరిషత్‌కు రూ. 6.25 కోట్లు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రూ.74 లక్షలు, మెడికల్ కళాశాల భవనానికి సుమారు రూ.40 కోట్లు మంజూరు చేయాలని కోరారు.
వేములవాడ ఏరియా ఆసుపత్రిలో 50 పడకల మాతా శిశు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. వేములవాడకు ట్రామా కేర్ సెంటర్ మంజూరు చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్, భీమారం మండలాలకు 108 వాహనాలు మంజూరు చేయాలని కోరారు. వేములవాడలో వంద పడకల ఆసుపత్రికి సరిపడా వైద్యులు, ఉద్యోగుల పోస్టులను మంజూరు చేయాలన్నారు. సూరమ్మ చెరువురు రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువ భూసేకరణ కోసం నిధులు మంజూరు చేయాలన్నారు.
మెట్‌పల్లిలో వైద్య విధాన పరిషత్ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు. కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రికి విన్నవించారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో పలుమార్లు విన్నవించానని గుర్తు చేశారు. మెట్‌పల్లి పట్టణంలో మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి నిర్మించాలని కోరారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అల్ట్రాసౌండ్ స్కాన్ మిషిన్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి భవనం పూర్తయి నెలలు గడుస్తున్నా అందులో వైద్యుల కొరత ఉన్నందున వైద్యులను నియమించాలని కోరారు. మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, కోరుట్ల నాలుగు మండలాలకు అంబులెన్స్‌లు కావాలని తెలిపారు. కోరుట్ల పట్టణంలో గల వంద పడకల ఆసుపత్రిలో అవసరమయ్యే పరికరాలను త్వరితగతన అందజేయాలని విన్నవించారు. కోరుట్ల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ భవనాలను త్వరగా పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు.
జిల్లాకు అవసరమైన డ్రగ్స్ పెండింగ్ బిల్లు మంజూరు ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ కోరారు. జగిత్యాల ప్రధాన ఆసుపత్రిలో ఆక్సీజన్ ప్లాంట్ రిపేర్ చేయాలన్నారు. జగిత్యాల నూకపల్లి డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు వైద్య ఆరోగ్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేసి అవసరమైన సిబ్బంది నియమించాలని కోరారు. మెడికల్ కళాశాల విద్యార్థులకు మూడు బస్‌లు మంజూరు చేయాలని, జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీకి ప్రిన్సిపాల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌లను నియమించాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఖాద్రి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ పాల్గొన్నారు.

# ఎర్రచందనం దొంగల ముఠా అరెస్ట్



ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా, మే10:ఈ దినం అనగా 10/05/2025 తదిన ( తిరుపతి అటవి క్షేత్రాధికారి వారికి అందిన రహస్య సమాచారము మెరకు మాముదూరు సెక్షన్ సిబ్బంది మరియు తో కలసి నార్తు బిటు నందు సుమురు 4.00 గంటలకు వాహనములను తనిఖీ చేయు చుండగా ఒక మాయనమును అతి వసమునా రావడం గమనించా ఆపమని డివైస్ వేయిగా వాహనము డ్రైవర్ యూనిఫైరంలో ఉన్న అటవీ అధికారులను గమనించి సదరు అయనమును మాముదురు (గ్రామ సమీపమున ఉటి కాలువ వద్ద హనమును వదిలి పారిపోయినారు. ముద్దయిలను పట్టుకొనుటకు ప్రయత్నించగా దొరకలేదు పారిపోయినారు. సదరు వాహనమును పరిశీలించగా హెూండా యాక్సెంట్ ఏపీ 03-9 4481, వాహనంలో 10ఎర్రచందనం దొంగలు ఉన్నవి వాటి బరువు సుమారు 259 కేజీలు ఉన్నది. కేసు దర్యాప్తులో ఉన్నది ఈ దాడిలో పాల్గొన్న వారు సుదర్శనారెడ్డి అటవీ క్షేత్ర అధికారి( ఎఫ్ఆర్ఓ తిరుపతి 3.గాష్ కరీమ్ డి వై ఆర్ ఓ మాముదురు సెక్షన్ అదిరి ఏపీ శరవణ కుమార్ ఎఫ్ డి ఓ జాయ్యి. అరవింద్ ఎఫ్ బి ఓ మరియు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# 4లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి




మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:బడా బాబులకు, కార్పొరేట్లకు ఆదాయాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. ఆదివారం శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం హుజూర్నగర్ టౌన్ కార్యాలయంలో హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మొదటి మహాసభ భారతం రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ప్రస్తుతం 26.50లక్షల మంది కార్మికులు పేర్లు నమోదయాయని సుమారు 14 లక్షల మంది కార్మికులు మాత్రమే రెన్యువల్ లో ఉన్నారని, ఆరు లక్షల కోట్ల సెస్సు వసూలైతే కార్మికులకు ఇచ్చింది కేవలం 1500 కోట్లు మాత్రమే అని, కార్మికుల నోట్లో మట్టి కొట్టి 2554 కోట్లు ఇతర పథకాలకు అక్రమంగా మళ్ళించారని బోర్డులో నిధులు పుష్కలంగా ఉన్న కేంద్ర చట్టం ప్రకారం పెన్షన్ స్కాలర్షిప్లు అడ్డాలపై మౌలిక సదుపాయాలు సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం లాంటి పథకాల అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయని అన్నారు. ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వం 2019-20 లో లేబర్ కోడులను పార్లమెంట్లో ఆమోదింప చేసుకుంది. కానీ కార్మిక వర్గం నుండి బలమైన ప్రతిఘటన ఎదురై కోడ్స్ అమలు కాలేదు. మరలా ప్రస్తుతం లేబర్ కోడులను అమలు చేసేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి దీటుగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని నిర్మాణరంగా కార్మికులు పెద్ద ఎత్తున ఈ సమ్మెలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పాముల ఉపేందర్ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.



అధ్యక్షులు షేక్ నాగుల మీరా ప్రధాన కార్యదర్శి దండిగల మల్లేష్ కోశాధికారి అమరబోయిన నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు వై శ్రీను, సహాయ కార్యదర్శి గండు సతీష్, సభ్యులుగా కాసారపు నరేష్ కర్నే రవి చక్రాల నాగేశ్వరరావు కొత్తపల్లి శ్రీను అనబత్తుల శ్రీను తురక నరేష్ షేక్ మున్నేర్ ఇంటి నాగరాజు ఎన్నికయ్యారు కార్యక్రమంలో శేషు దుండిగల నారాయణ సీతారాములు నబి షబ్బీర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వేదిక పూర్తి వివరాలు



ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా,మే10:ఈ నెల 12న సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ: జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ తిరుపతి, జిల్లా కలెక్టరేట్ నందు, డివిజనల్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి ప్రారంభించి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ నేపథ్యంలో అందరు జిల్లా అధికారులు కలెక్టరేట్ నందలి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్ కు సంబంధిత అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు

# పీసీసీసి మహేష్ కుమార్ ను కలిసిన సదాశివపేట కాంగ్రెస్ నాయకులు




సదాశివపేట మే10 మన ప్రజాప్రతినిధి: ఈరోజు సంగారెడ్డి పట్టణంలో ఓ ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొన్న బొమ్మ మహేష్ కుమార్ గారిని కలిసిన సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముని పల్లి సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజ్ గౌడ్ పిల్లోడు విశ్వనాథం కోవూరు శంకర్ గౌడ్ చిరంజీవి కలవడం జరిగింది

# ప్రత్యేక పూజలు మధుసూదన్ రెడ్డి



మనప్రజాప్రతినిధి//శ్రీ కాళహస్తి:శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం,లోబావి సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో అద్భుత విజయాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రేణిగుంట జడ్పిటిసి సంధ్యారాణి తదితరులు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృపాకటాక్షాలు శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని అలాగే పేద ప్రజల మొహంలో చిరునవ్వు కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అనునిత్యం ప్రజల కోసమే శ్రమించిన మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారు చల్లగా ఉండాలని స్వామివారికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పగడాల





రాజు, యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్,మాజీ దేవస్థానం బోర్డు మెంబర్ మున్నా రాయల్,మాజీ కౌన్సిలర్ కంఠ ఉదయ్ కుమార్,పులి రామచంద్ర,అప్పిని సుధాకర్, మోగరాల గణేష్, జనార్ధన్,జీవీకే రెడ్డి,విజయ, భారతమ్మ,చెంచయ్య నాయుడు, నారాయణ,నరేంద్ర, రాజేంద్ర, జొన్నలగడ్డ రవి,సాయి, సుధీర్, ప్రసాద్,సూర్య, యాకూబ్,అక్షయ్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ భారీ ర్యాలీ




మనప్రజాప్రతినిధి//చేర్యాల:సాయిద పోరాటం, స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ కీలక పాత్రలి సీపీఐ పార్టీతోనే ప్రజా సమస్యల పరిష్కారం సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ఆకునూరులో సిపిఐ భారీ ర్యాలీ బహిరంగ సభ చేర్యాల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, స్వతంత్ర్య ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిన ఘనత సీపీఐకే దక్కిందని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. సీపీఐ ఆకునూరు గ్రామ శాఖ 5వ మహాసభ సందర్భంగా ఆదివారం గ్రామంలోని అంగడి బజారు నుండి కచ్చిరు చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ సీపీఐ జెండాను జిల్లా కార్యదర్శి మంద పవన్ ఎగురవేశారు. అనంతరం గౌడ కమిటీ హాల్ లో నిర్వహించిన



సభకు సీపీఐ మండల కార్యదర్శి అందె అశోక్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ కార్మిక, కర్షకుల పక్షపాతి పార్టీగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దున్నేవాడికే భూమి దక్కాలని 10 లక్షలు ఎకరాల భూములను పేదలకు పంచి 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐకి మాత్రమే దక్కిందన్నారు. 44 కార్మిక చట్టాలను కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 4 కోడ్ లుగా చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మత కల్లోలను సృష్టిస్తూ మోడీ చేస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను శ్రామిక వర్గం త్రిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చేర్యాల మండల కార్యదర్శి అందే అశోక్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అధికార మదంతో తప్పుడు ఆరోపణలు



సదాశివపేట,మార్చి 11,( మన ప్రజా ప్రతినిధి పత్రిక ): తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ సదాశివపేట పట్టణంలో మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. పట్టణ కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ తనపై చేసిన తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టారు. సత్యనారాయణ చేసిన ఆరోపణలో ఎలాంటి నిజాలు లేవని అన్నారు. లిఫ్ట్ రోడ్డు లో ఉందని అధికారులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. తనకు ఆరోగ్య పరిస్థితిలో దృష్ట టెంపరరీ లిఫ్ట్ నిర్మాణం చేపట్టి మూడు నెలల లోపు తొలగిస్తానని అధికారులకు లెటర్ కూడా రాసి ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు అధికార మదంతో ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ సర్వేనెంబర్ 590 /1/2/ ఈదుల వాగు వద్ద షెడ్యూల్ ఏర్పాటు చేసే అద్దెకివ్వడం నిజం కాదా అని ప్రశ్నించారు. తనపై చేసిన ఆరోపణను ఆధారాలతో చూపిస్తానని దమ్మంటే చర్చకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. ఏమైనా అక్రమాలు చేసి ఉంటే అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్, మాజీ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష్, ఆకుల శివ, శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్, బరాడి శివ తదితరులు పాల్గొన్నారు

# అంబలి పంపిణీ



ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:తిరుపతి ఆర్టీసీ ఏడుకొండలు బస్టాండ్ ఆవరణలో ఆటో స్టాండ్ గత 20 సంవత్సరాల నుంచి నిర్వహించబడుతుంది. ఈ నేపథ్యంలో గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఈరోజు అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించి దాదాపుగా వెయ్యి మందికి పైగా అంబలి పంచడం జరిగింది. ఇది తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఆటో స్టాండ్ లో దాదాపు 100 మంది పైగా సభ్యులు ఉన్నారని ఆ స్టాండ్ ప్రెసిడెంట్ కె కుప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఎస్ఎం శ్రీను, ట్రెజరర్ కేసువులు, సభ్యులు విజయ్, శేఖర్ , మురుగన్ తెలిపారు.

# ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు



మనప్రజాప్రతినిధి//దినపత్రిక,చేర్యాల,జనగాం: సిద్దిపేటజిల్లామద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలోనీ బేతనియ ప్రార్ధన మందిరం కమిటీ ఆధ్వర్యంలో మదర్స్ డే సందర్భంగా మాతృమూర్తులు అందరిచేత కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి డేవిడ్ రాజ్ మాట్లాడుతూ....తల్లి ప్రేమ ప్రపంచంలో అత్యంత శ్రేష్ఠమైనది,ప్రపంచంలో అన్నిటికంటే తల్లి ప్రేమ ఎంతో గొప్పది. అలాంటి మాతృమూర్తుల అందరితో కేక్ కట్ చేపించి మదర్స్ డే శుభాకాంక్షలు తెలియ చేశారు. సంఘం అధ్యక్షులు జీడికంటి సుధాకర్ మాట్లాడుతూ... మన బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తుందని, జీవితాంతం పిల్లలే తన సర్వస్వం గా భావించే అమ్మ ప్రేమను మించిన ప్రేమ




ప్రపంచంలో మరొకటి లేదని కొనియాడారు. మనల్ని కని, పెంచి, పెద్ద వాళ్లను చేసి మంచి భవిష్యత్తు ఇచ్చిన అమ్మకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమన్నారు. బిడ్డల ఆనందమే తనకు వెలకట్టలేని సంతోషంగా జీవితాంతం ఆమె సర్వస్వాన్నీ బిడ్డల కోసం అర్పించే తల్లిని మించిన దైవం మరొకటి లేదని అన్నారు. సృష్టిలో తల్లి ప్రేమ ఎంతో గొప్పదని, మనల్ని కనిపెంచిన మాతృమూర్తే మనకు కనిపించే దైవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మాచర్ల ఆశిష్, కోశాధికారి జీడికంటి ప్రకాష్,పాకాల దానియేలు,యూత్ అధ్యక్షులు జీడికంటి జేరాజు గౌరవ అధ్యక్షులు జీడికంటి సామెల్,జీడికంటి మధు,మంద ప్రసాద్,జీడికంటి ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెళ్లిరోజు వేడుకలు



సదాశివపేట, మే 11, ( మన ప్రజా ప్రతినిధి):మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన వైస్ చైర్మన్ చింతా గోపాల్ సదాశివపేట పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ స్వగృహంలో 28వ సంవత్సర పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చింతా గోపాల్, సాతాని శ్రీశైలం, ఇంద్రమోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, నసీర్, ఆకుల శివ, పిల్లిగుండ్ల వీరేశం, శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్ , బరాడి శివ, రాజు తదితరులు పాల్గొన్నారు

# అన్నపూర్ణ కు మదర్స్ డే

## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల,జనగామ:కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మదర్స్ డే సందర్భంగా కొమురవెల్లి శ్రీ బండారి మల్లికార్జున స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి శ్రీమతి అన్నపూర్ణ ని శాలువాతో సత్కరించి గౌరవించడం జరిగింది. ఈ సత్కార కార్యక్రమంలో మాజీ చైర్మన్ కామిడీ రమేష్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీమ లక్ష్మణ్ పాల్గొన్నారు. వారు మాతృత్వ మహిమను కొనియాడుతూ, మహిళల ప్రాధాన్యతను గుర్తించాల్సిన అవసరం పై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా శ్రీమతి అన్నపూర్ణ కి మదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఎంతో ఆత్మీయంగా, గౌరవవంతంగా సాగింది.

# డ్రైనేజీ నిర్వహణ లేక ప్రజల అవస్థలు



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్:గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 డివిజన్ దేవన్నపేట బతుకమ్మ కాలనీ - 2 లో సి సి రోడ్డు వేసి దాదాపు 5 సంవత్సరాలు కావస్తున్నప్పటికి డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేయని కారణంగా కాలనీలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంధని కాలనీ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్ కి పలుమార్లు విన్నవించిన ఫలితం లేదన్నారు. ఈ సందర్భంగా డి బి ఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ మాట్లాడుతు దళిత కాలనీలో సీసీ రోడ్లు వేసి డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేయకపోవడం, ఉన్న మురికి కాలువలో చెత్తను తీయక పోవడం వలన కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మోరీ లు లేక ఇంటికో గుంత తీస్తే వాటి నుండి వచ్చే ధుర్వాసన, మరియు ధోమల వల్ల అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. అలాగే ధళిత కాలనీ లకు చెత్త బండి వచ్చిన దాఖలాలే లేవన్నారు. ఇప్పటికైనా 65 వ డివిజన్ కార్పొరేటర్ స్పందించి ఈ డ్రైనేజీ కాలువల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, అదేవిధంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ఈ సమస్యల పై దృష్టి సారించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నేస్తం యూత్ అధ్యక్షుడు చుంచు రాజశేఖర్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పశ్య కన్నమ్మ సంతాప సభ



మనప్రజాప్రతినిధి //హుజూర్ నగర్:నేడే స్వాతంత్ర్య సమరయోధురాలు తెలంగాణ సాయుధ పోరాట వీరనారి కామ్రేడ్ పశ్య కన్నమ్మ సంతాప సభను హుజూర్ నగర్ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం ఏప్రిల్ 30న అనారోగ్య కారణాల చేత మృతి చెందిన కన్నమ్మ సేవలను కొనియాడుతూ సోమవారం హుజూర్ నగర్ లోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో సోమవారం ఉదయం జరిగే సంతాప సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర ప్రెస్ అకాడమీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలతో పాటు పలువురు ప్రముఖ సిపిఐ నాయకులు, ఇతర పార్టీల నాయకులు పాల్గొంటారని తెలిపారు. పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా సన్మానం




నేరేడుచర్ల (మనప్రజాప్రతినిధి ) :రజక సంక్షేమ సంఘం ప్రభుత్వ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షుడికి సన్మానం సూర్యాపేట జిల్లా రజక సంక్షేమ సంఘం ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పగిళ్ళ హుస్సేన్ కు నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో నల్గొండ ఎక్సైజ్ ఎస్సై ఖమ్మంపాటి విజయ్ కుమార్ మరియు నిమ్మల సైదులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పగిళ్ళ హుస్సేన్ మాట్లాడుతూ జిల్లాలోని రజక ఉద్యోగుల సమస్యల పట్ల రజక జాతి సమాజంలో ఎదుర్కొంటున్న అనేక సాంఘిక అసమానతులపై తనవంతుగా పోరాటం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడారం గ్రామ మాజీ వార్డు సభ్యులు ఖమ్మంపాటి శ్రీనివాస్ మరియు రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# అడవి ప్రాంతంలో కుళ్లిన మృతదేహం




మన ప్రజాప్రతినిధి తెలుగుదిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 11 : నార్సింగ్ మండల పరిధిలోని నర్సంపల్లి పెద్దతండ అడవి ప్రాంతంలో కుళ్లిపోయిన మృత్యుదేహం తండాలో కలకలం రేపింది, ఆదివారం ఉదయం కట్టెల కోసం అడవిలోకి వెళ్లిన గిరిజనులు తండాకు రెండు కిలోమీటర్ల దూరాన రెండు బండరాల మధ్యలో కుళ్లిపోయిన మృతి దేహం కనిపించింది, వెంటనే నార్సింగ్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా, వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న నార్సింగ్ ఎస్సై అహ్మద్ మొయిఉద్దిన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు, అడవిలోకి మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందార, లేక ఇంకా ఏదైనా విషయం ఉన్నదా అనేది తెలియాల్సి ఉంది.

# గ్రామస్తుల ఐక్యత అభినందనీయం



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:అమ్మవారి ఆశీస్సులతో గ్రామాభివృద్ధి కలగాలి ప్రతీ సమస్యకు అండగా ఉంటాను, జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కొత్త దొమ్మాట గ్రామంలో పెద్దమ్మతల్లి, దుర్గమ్మతల్లి ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం గ్రామస్తుల ఐక్యతతో రెండు దేవాలయాలు ప్రతిష్టాపించుకోవడం అభినందనీయమని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.



ఆదివారం చేర్యాల మండలంలోని కొత్త దొమ్మాట గ్రామం లో పెద్దమ్మతల్లి, దుర్గమ్మతల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో ముఖ్యఅతిధిలుగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే డా. పల్లా మాట్లాడుతూ..తల్లుల ఆశీస్సులతో గ్రామ ప్రజలతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే భక్తులందరికీ చల్లగా చూడాలని కలగాలి. వేద పండితుల ఆధ్వర్యంలో కులస్తులందరూ భక్తి శ్రద్ధలతో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామస్థుల కృషితో దేవాలయాలు బ్రాహ్మణంగా వెలసినట్టు కొనియాడారు. దేవాలయ నిర్మాణానికి సహకరించిన దాతలందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో సిరిసంపదలు, రెండు పంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షించారు. గుడి కమ్యూనిటీ హాల్ నిర్మాణం, విద్యారంగం సహా ఇతర అవస రాల్లోనూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఇక కార్యక్రమంలో బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మానవ హక్కుల మండల అధ్యక్షులుగా ఈశ్వర్



మన ప్రజాప్రతినిది తెలుగు దినపత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 11:మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య అధ్యక్షానా మెదక్ జిల్లా అధ్యక్షులు సాయి యాదవ్ ఆధ్వర్యంలో కొత్తగా జిల్లా కార్యవర్గం ను ఏర్పాటు చేయడం జరిగింది, జిల్లా కార్యవర్గంలో చేగుంట మండలానికి చెందిన మహమ్మద్ నదీమ్ హాసన్ ను జిల్లా జాయింట్ సెక్రెటరీగా, చింతాకుల లింగం ని కార్యవర్గ సభ్యులుగా, కానారం ని కార్యవర్గ సభ్యులుగా, పి. ఈశ్వర్ ని చేగుంట మండల అధ్యక్షులుగా, రాజ్ పురోహిత్ రామసింగ్ ని మెదక్ జిల్లా నేషనల్ హ్యూమన్ రైడ్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సామాన్యుల, సమస్యల మీద పోరాటం చేసేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని రామ్ సింగ్ రాజ్ పురోహిత్ అన్నారు.

# దరఖాస్తు చేసుకోవాలి





మనప్రజాప్రతినిధి//ఖమ్మంజిల్లా మే11:అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం బోనకల్ మండలం ఎల్. గోవిందాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్ ఖమ్మం/బోనకల్,భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదివారం అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ఎల్. గోవిందాపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావునీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతిలో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే



అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఎల్. గోవిందాపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి (69) దరఖాస్తులు స్వీకరించి, రశీదులు ఇచ్చారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మండలంలోని కలకోట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అధికారులు భూ సమస్యలకు సంబంధించి 200 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బోనకల్, మధిర మండల తహసీల్దార్లు ఏ. పున్నంచందర్, రాంబాబు, ఆర్ఐ లు మైథిలి, నవీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి



మనప్రజాప్రతినిది//చేగుంట మే11: కర్ణాలపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్దకు దైవదర్శనానికి వచ్చి బైక్ అదుపుతప్పి మృతి చెందిన సంఘటన చేగుంట మండలం జరిగింది, వివరాలకు వెళితే రామయంపేట్ మండలం దంతాపల్లి గ్రామానికి చెందిన కేసరి ప్రవీణ్ (25) తమ బంధువులు కర్నాల పల్లి శ్రీ కి రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద అమ్మవారి మొక్కు చెల్లించుకుంటే అక్కడికి వచ్చి తిరిగి వెళుతుండగా టిఎమ్ఆర్ వెంచర్ వద్ద బైకు అదుపుతప్పి అక్కడికక్కడే మృతి చెందాడు ఇట్టి విషయంలో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ ఐ జి,చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించరు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు


# గంజాయి తో పట్టుబడిన ముగ్గురు యువకులు



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :శనివారం సాయంత్రం సుమారు 9:00 గంటల ప్రాంతంలో ఎన్ డి పి ఎస్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డిప్యూటీ కమీషనర్ జి. అంజన్ రావు మరియు జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి కె. చంద్రశేఖర్ ఆదేశానుసారం హన్మకొండ లో పరిమళ కాలనీ శివారు లో తనిఖీలు చేయుచుండగా, అనుమానస్పద స్థితిలో ముగ్గురు యువకులు ఒక సంచి తో పట్టుపడ్డారు. అట్టి సంచిని తనిఖీ చేయగా సుమారు 700 గ్రాముల గంజాయి పట్టు పడింది. పట్టు పడిన యువకులను విచారించగా ఏ1 కుందెల ఇంద్ర తేజ (22) ఏ2 తమ్మె భాను తేజ (21) ఏ3 బెల్లం అరవింద్ (19) అని తెలిపారు. దీనిలో ఏ1 ముద్దాయి గంజాయి త్రాగడానికి అలవాటు పడి తన స్వంత ఖర్చుల కొరకు ధనార్జనకు కొంత మంది వ్యక్తులకు విక్రయిస్తున్నాడు. ఇట్టి గంజాయిని ఎక్కడి నుండి విక్రయిస్తున్నావని అధికారి మరియు వారి సిబ్బంది ప్రశ్నించగా ఇట్టి గంజాయిని తాను హైదరాబాద్ లోని దూల్ పేట వద్ద కొంత మంది అపరిచిత వ్యక్తుల నుండి కొనుగోలు చేసినట్లు తెలిపినాడు, ఏ2 మరియు ఏ3 ముద్దాయిని విచారించిగా, వీరు ఇద్దరు కలసి 50 గ్రాము లు ఏ1 అయిన కుందేలా ఇంద్ర తేజ వద్ద కొనుగోలు చేసి ఇట్టి గంజాయి సేవిస్తామని తెలిపినారు. ఇద్దరి నుండి 50 గ్రాముల చొప్పున మొత్తం 100 గ్రాములు మరియు ఏ1 నుండి 600 గ్రాములు మొత్తం 700 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని అమ్మడం మరియు కొనడం చట్టరీత్యా నేరమని తెలిపి వారి వద్ద నున్న సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి హన్మకొండ న్యాయ స్థానంలో న్యాయమూర్తి వద్ద హాజరు పరచి వారి ఆదేశానుసారం జైలు కు తరలించడం జరిగింది. ఇట్టి ఎండు గంజాయి విలువ సుమారు 13,000/-రూ..గా ఉంటుందని హన్మకొండ ఎస్ హెచ్ ఓ జి. దుర్గా భవాని సి ఐ తెలిపారు. ఇట్టి తనిఖీలలో ఎస్ ఐ లు వెంకన్న చందు, బి. క్రిష్ణ మూర్తి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 12 : చేగుంట మండలం మక్కారాజుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాది రెడ్డి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, గ్రామ అధ్యక్షులు కొండల్ రెడ్డి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా తేదీ, 11,మే : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామనికి చెందిన 2004-2005 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి స్నేహితురాలు కవిత వాళ్ళ భర్త గత కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది ఈ విషయం తెలిసిన ఆమె పదవ తరగతి స్నేహితులు చలించిపోయారుఆమెకు ఇద్దరు కూతుర్లు ఆమె ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉంది కవిత కు ఇద్దరు కూతుర్ల వున్నారు వారి చదువుల కొరకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా ఆమె కు ఆర్థిక సహాయం చేద్దాం అని విద్యార్థులు అందరు కలిసి కవిత కు 15000 రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేశారు ఇందులో పదవ తరగతి మిత్రుల బృందం సభ్యులు ఉన్నారు ఈ సహాయం చేసిన తమతో చదువుకున్న స్నేహితులకు కవిత పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారుపూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మా స్నేహితులలో ఎవరికి ఎ కష్టం వచ్చిన గ్రూప్ సభ్యులు అందరం కలిసి వారి కష్టలను పాలు పంచుకోవాలని కోరుకుంటున్నాం అని అన్నారు




# సంత్ సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో క్రోవ్వత్తుల ర్యాలీ

మన ప్రజా ప్రతినిధి తిరుమలగిరి తేదీ 11/05/2025 ఆదివారం :మాతృభూమిని కాపాడడం కోసం సింధూర యుద్ధంలో పాకిస్తాన్ సైన్యంతో వీర పోరాటం చేసి వీరమరణం పొందిన బంజారా గిరిజన ముద్దుబిడ్డ మురళి నాయక్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ సంత్ సేవాలాల్ తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మున్సిపల్ కేంద్రంలో క్రోవ్వత్తుల తో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశాన్ని పాకిస్థాన్ మూకల నుండి కాపాడడం కోసం యుద్ధం చేస్తూ వీర మరణం పొందిన మురళి నాయక్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. యుద్ధంలో వీరమరణం పొందిన వీరులందరికీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ సేవాలాల్ కమిటీ గౌరవ అధ్యక్షులు ధరావతు జుమ్మిలాల్ నాయక్, అధ్యక్షులు బానోతు రాములు నాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు కిష్టు నాయక్, మాజీ కౌన్సిలర్ భాస్కర్ నాయక్, ఉపాధ్యక్షులు కుమార్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్,నాయకులు ధరావత్ రామోజీ, దాచేపల్లి వెంకన్న, గిలకత్తుల రాము గౌడ్, గాదరబోయిన లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, దుప్పల్లి అబ్బాస్, కందుకూరి విష్ణు, జంపాల బిక్షం, రాపాక సోమేష్,ధరావతు బిక్షం నాయక్, ఉపాధ్యాయులు నాగు నాయక్, లకుపతి నాయక్, వివిధ సంఘ నాయకులు తదితరులు అందరు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇన్ని కొర్రీలు ఎందుకు



నేరేడుచర్ల , (మన ప్రజాప్రతి నిధి దినపత్రిక ): సిపిఐ నేత ధనుంజయ నాయుడుసూటిప్రశ్నఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇన్ని కొర్రీలు ఎందుకు పెడుతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రశ్నించారు. ఆదివారం నాడు ఆయన పట్టణ సిపిఐ ముఖ్యుల సమావేశంలో మాట్లాడుతూ.... ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లను కేటాయిస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించిన గృహ నిర్మాణశాఖ మంత్రి, ఇళ్ల ఎంపికలో లేనిపోని నిబంధనలు పెడుతున్నారని, 400 నుంచి 600 చదరపు అడుగుల మేరకే ఇంటి నిర్మాణం జరపాలని అంతకుమించి స్థలం ఉంటే ఇందిరమ్మ ఇళ్లకు అనర్హులు అని, నిర్ణయించడం ఇబ్బందికరమని ఎన్నికల సందర్భంగా మాత్రం ఖాళీ స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించి ఇప్పుడు 400 నుంచి 600 చదరపు అడుగుల మేరకే ఉండాలని నిర్ణయించడం సరైన పద్ధతి కాదు అని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ను మహిళల పేరుతో ఎంపిక చేస్తున్నారని అయితే ఆమె తల్లిదండ్రుల ఆధార్ కార్డు వివరాలు అడుగుతున్నారని 2006 కంటే ముందు ఆధార్ కార్డులు లేవని 2006 కంటే ముందే చనిపోయిన వారి తల్లిదండ్రుల ఆధాలు కార్డు వివరాలు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తావని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు రాజకీయ జోక్యం చేసుకుంటున్నారని ఇది తగదు అని, నేరేడు చర్ల మండలంలో పలు గ్రామాల్లో ఒక ఇంటికి మూడు నుంచి ఐదువేల రూపాయలు పంచాయతీ కార్యదర్శులు వసూలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, నిరూపిస్తానికి తమ పార్టీ గ్రామ కార్యదర్శులు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ విచారణ జరిపించాలని ఆయన కోరారు. రాజకీయ జోక్యంలేకుండా అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, లంచాలకు తావు లేకుండా చూడాలని ఆయన కోరారు సమావేశంలో పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, యువజన నాయకులు కొమ్రరాజు వెంకట్ ఉన్నారు

# ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి జయంతి ఉత్సవం



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట రూరల్, మే, 11: సిద్దిపేట మండలం పుల్లూరు బండ శ్రీ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో నరసింహ జయంతి ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది.. ప్రహ్లాదుని ప్రార్థన మేరకు శ్రీమన్నారాయణుడు నరసింహ స్వామి రూపం లో ఉగ్ర రూపం లో ఆవిర్భవించి హిరణ్యకశి పున్ని సంహరించినరోజు నరసింహ జయంతి. విశాఖ శుద్ధ చతుర్థశిరోజున స్థంభం నుండి నరసింహ స్వామి ఆవిర్భవించిన రోజున ప్రతి సంవత్సరం పుల్లూరు బండ క్షేత్రం లో నరసింహ జయంతి ఉత్సవం జరుగుతుంది.. అందులో భాగంగా ఆదివారం రోజున పుల్లూరు బండ క్షేత్రం లో నరసింహ జయంతి ఉత్సవం దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి శ్రీనివాసా చార్య, పొడిచేటి రామకృష్ణ,కోయిల్ కాందాలై అచ్యుత్, కలకుంట్ల వెంకట్, కలకుంట్ల నచికేత,సంపన్ ముడుంబై రుత్విక్,సాయి కృష్ణ ల ఆధ్వర్యంలో ఉత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం స్వయాభూ లక్ష్మీ నరసింహ స్వామి కి నవకళశ అభిషేకం నిర్వహించారు. ఉత్సవం లో భాగంగా సుదర్శన నరసింహ హెూమం ఘనంగా నిర్వహించారు. హెూమం అనంతరం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవం వైభవం గా నిర్వహించారు. అనంతరం స్థంభోద్భవ సమయం లో అర్చకులు సంప్రదాయబద్ధంగా డోలోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్లసుమా రంగాచార్యులు హనుమాన్ దీక్షా స్వాములకు భిక్ష, ఉత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు.. ఉత్సవం లో పుల్లూరు గ్రామ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ప్రసాద రెడ్డి,ఉడుత మల్లేశం, కోడూరి శ్రీనివాస్, ఉడుత రవి, పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా తేదీ ,11 ,మే :11 మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు వెహికల్ చెకింగ్ లో భాగంగా ఈ రోజు పెద్దలింగాపూర్ గ్రామంలో వెహికల్ చెకింగ్ చేయగా మద్యం సేవించి వాహనం నడిపిన 11 మంది పైడ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడమైనది. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ఎవరు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు

